

# ఆ కలం విలువ 75 లక్షలు

కత్తి కంటే కలం గొప్పది! ఈ ఫొటోలో చూస్తున్న కలం గొప్పది మాత్రమే కాదు! చాలా చాలా ఖరీదైనది! ఎంత ఖరీదైనదంటే... ఈ ఒక్కపెన్ను ఖరీదుతో 25 లక్షల మూడు రూపాయల పెన్నులు కొనేయవచ్చు. విషయం అర్థమైపోయింది కదూ... ఈ పెన్ను విలువ రూ.75 లక్షలు. ఈ పెన్నుపై 650 వజ్రాలు పొదిగారు. 23 క్యారెట్‌ల పెలాడియంతో పాలీ తయారు చేశారు. ఇటలీకి చెందిన 'ఇమోంట్ ' కంపెనీ 'రిప్పల్ హెచ్‌ఆర్‌హెచ్' పేరుతో దీనిని రూపొందించింది. ఇలాంటివి ప్రపంచంలో 39 మాత్రమే ఉన్నాయి. దీనిని చూడాలని ఉందా.. అయితే, హైదరాబాద్‌లో జరుగుతున్న పుస్తక ప్రదర్శనకు చలో!